ఆరు గ్యారెంటీలతో పేదలకు మేలు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలతో పేదలకు మేలు కలుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కర్కాల గ్రామంలో ప్రజాపాలన ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ఆధారంగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాలు అందించేందుకు ఎంపిక చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. అర్హుల ఎంపిక విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం కర్కాల, హరిపిరాల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ సేగ్యం సురేఖా సురేందర్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మా మల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, సుధాకర్, రామ్మూర్తి, వెంకట్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కార్యదర్శులు

దంతాలపల్లి, జనవరి 6: మరణించిన వారి పేరుపై పెన్షన్ కాజేసిన ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోగా, మిగిలిన వారిని విధులోకి తీసుకున్నట్లు ఎంపీవో అఫ్సర్‌పాషా తెలిపారు. మండలంలోని గున్నెపల్లి గ్రామంలో 28 మంది వివిధ కారణాలతో మరణించగా, వారి పేర్లను తొలగించకుండా రెండేళ్లుగా పంచాయతీ కార్యదర్శి అక్షర, కొన్ని నెలలు ఇన్‌చార్జులుగా పనిచేసిన కార్యదర్శులు శ్రీకాంత్, వెంకన్నను గతేడాది మేలో కలెక్టర్ సస్పెండ్ చేశారు. అధికారులు విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదిక అందించగా, పరిశీలించిన కలెక్టర్ బాధ్యురాలు అక్షరను శాశ్వతంగా విధుల నుంచి తొలగించారు. మరో ఇద్దరు కార్యదర్శులు శ్రీకాంత్, వెంకన్నను విధుల్లో చేరాలని ఆదేశించగా, శనివారం వారు తమ గ్రామాల్లో విధులో చేరినట్లు ఎంపీవో తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మహబూబాబాద్ బ్రాంచ్** వారు బచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **అంగోతు భాగ్యలక్ష్మి**, W/o : శంకర్, **వయస్సు** : 30 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 7-1-1/2/Q/1, సాలార్ తండ, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : పురపాలక సంఘం మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు, మహబూబాబాద్, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్ట్రార వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మహబూబాబాద్ పట్టణంలో మున్సిపల్ డోర్ నెం. 7-1-1/2/Q/1 (PTIN NO: 1168011169)నకు సంబంధించిన R.C.C. కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణము 522.30 చ॥ఫీట్లు గృహముతో సహా స్థల వైశాల్యం : 194.00 చ॥గ॥లు సమము : 162.20 చ॥మీ॥లు. **డాక్యుమెంట్ నెం. 10997/2023** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** బానోత్ సునీత గారి గృహము, **పడమర** : 10 ఫీట్ లేన్ & అంగోతు సుభద్ర గారి గృహము, **ఉత్తరం** : ఇతరుల గృహము, **దక్షిణం** : ధారావత్ బాలాజీ గారి గృహము.

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9399311809

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి ప్రవేశాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్ అగస్టీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 వరకు రూ.100 చెల్లించి మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

గడ్డివాము దగ్ధం

కురవి : సీరోలు మండలం ఉప్పరగూడెంలో శనివారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. గ్రామంలో నాగటి అప్పయ్య మృతిచెందగా, అంతిమయాత్రలో పటాకులు కాల్చుతుండగా ప్రమాదవశాత్తు రామయ్య గడ్డివాముకు నిప్పంటుకొంది. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా, ఫైరింజిన్‌తో వచ్చి మంటలను ఆర్పివేశారు.

దరఖాస్తుల్లో పొరపాట్లు లేకుండా చూడాలి

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 6: 'ప్రజాపాలన' దరఖాస్తుల్లో ప్రజలు నింపిన వివరాల్లో ఏమాత్రం పొరపాట్లు లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కువ మంది తమ సమస్యలకు సంబంధించిన వివరాలను నింపారని, జీపీల వారీగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల పరిషత్ పర్యవేక్షకురాలు రాధిక, పంచాయతీ సెక్రటరీ సుందర్‌నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, జనవరి 6: ప్రజా సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని కాచనపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహాలక్ష్మీ, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సంకల్పించిందన్నారు. పథకాల అమలు ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసాతో పాటు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఇప్పటికే మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సుసౌకర్యం కల్పించామనారు. అనంతరం మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ వివరాలను తహసీల్దార్ ఇమ్మానియెల్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పని తీరు బాగుందని అభినందించారు. సర్పంచ్ వజ్జయ్య, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ సోమేశ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పాండు పాల్గొన్నారు.

2,17,224 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 6: ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాల పరిధిలోని 461 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీల్లో 2,17,224 కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయాల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నామని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ పరిశీలన

డోర్నకల్: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది. మొత్తం 10,251 దరఖాస్తులు రాగా, ఆన్‌లైన్ చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. శనివారం ఆన్‌లైన్ ప్రక్రియను ఆర్డీవో అలివేలు పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, తహసీల్దార్ నాగభవాని పాల్గొన్నారు.

పెద్దవంగరలో 11,960 దరఖాస్తులు

పెద్దవంగర: మండలంలోని 20 గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో మొత్తం 11,960 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో బీ వేణుగోపాల్‌రెడ్డి శనివారం తెలిపారు. చివరి రోజు తహసీల్దార్ మహేందర్, ఎస్సై రాజు, ఎంపీవో సత్యనారాయణ, ఆర్ఐ లక్ష్మర్, ఏపీఎం రమణాచారి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లికుదురులో 20,122

నెల్లికుదురు : అర్హులందరూ అభయహస్తం 6 గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో రమాదేవి అన్నారు. పార్వతమ్మగూడెం, వస్రాంతండా, బంజర గ్రామాల్లో శనివారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలు నిర్వహించారు. ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలో 20,122 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి పీ రామారావు, మండల టీం లీడర్లు ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

డోర్నకల్ మున్సిపాలిటీలో 4,250

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో మొత్తం 4,250 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. వాటిని ఆన్‌లైన్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

నెల్లికుదురులో సర్వర్ డౌన్

నెల్లికుదురు: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం షురువైంది. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో, తహసీల్దార్ల సమక్షంలో కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. మొత్తం 15,912 దరఖాస్తులు వచ్చాయని ఆన్‌లైన్ చేయడానికి 13 మంది ఆపరేటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. తొలిరోజు సర్వర్ డౌన్ కావడంతో ఆన్‌లైన్ ప్రక్రియ నత్తనడకన సాగింది.

ఇరువర్గాల మధ్య గొడవ

25 మందిపై కేసు నమోదు

నర్సింహులపేట, జనవరి 6: అప్పు తీసుకొని తిరిగి ఇచ్చే విషయంలో ఇరువర్గాలు కొట్టుకున్న ఘటన శనివారం మండల కేంద్రంలోని జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎంపీడీవో కార్యాలయం వెనుక ఉన్న బజారుకు చెందిన ఓ వర్గానికి చెందిన వారు అప్పు ఇచ్చే విషయంలో పెద్ద మనుషుల్లోకి పిలుస్తారని కాలనీ వద్ద గొడవ పెట్టుకున్నారు. రాళ్లు విసురుకుంటూ ఇంటి నుంచి పోలీస్ స్టేషన్ వరకు పరుగులు తీస్తూ కొట్టుకోవడంతో ఇరువర్గాలకు గాయాలయ్యాయి. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి నిలువరించారు. ఇరువర్గాల వారు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం. ఎస్సై సతీశ్ మాట్లాడుతూ బహిరంగంగా కొట్టుకోవడంతో 17మంది పురుషులు, 8 మంది మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చెరువులో మునిగి ఒకరి మృతి

తొర్రూరు, జనవరి 6: చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మండలంలోని వెలికట్టలో జరిగింది. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బందు మహేందర్(39) అదే గ్రామంలోని సమీప బంధువు ఇటీవల చనిపోవడంతో చెరువు వద్ద కర్మకాండాలు నిర్వహించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో చెరువులో ఈత కొట్టేందుకు మహేందర్ వెళ్లి అరగంట వరకు రాకపోవడంతో గుర్తించిన బంధువులు బయటకు తీసి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీ స్థానాన్ని ఆదివాసీలకు కేటాయించాలి

మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గూడూరు, జనవరి 6: మహబూబాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఆదివాసీ గిరిజనులకు కాంగ్రెస్‌పార్టీ తరపున కేటాయించాలని ఆదివాసీ జేఏసీ కమిటీ సభ్యులు శనివారం మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించారు. ములుగులోని క్యాంపు కార్యాలయgలో మంత్రిని ఆదివాసీ నాయకులు కలిశారు. తమ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు న్యాయం జరగాలంటే ఎంపీగా ఆదివాసీకి టికెట్ కేటాయించాలని కోరారు. జీవో ఎంఎస్ 3, 29 చట్టాలను అమలు చేయాలని, మేడారం జాతరలో ఆదివాసీ సమ్మేళనానికి సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకురావాలని విన్నవించారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అవగాహన కల్పిస్తున్న జడ్జి సరిత

తొర్రూరు, జనవరి 6: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్టా సరిత అన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బుచ్చయ్య, ఎస్సై అరుణ, న్యాయవాదులు గణపురం రామకృష్ణ, గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఐ సౌజన్యకు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

నష్టపరిహారం చెల్లించాలి

'గ్రీన్‌ల్యాండ్ హైవే' బాధిత రైతులు

కేసముద్రం, జనవరి 6: గ్రీన్‌ల్యాండ్ హైవే కింద కోల్పోతున్న తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయంగా అసైన్డ్ భూమి ఇప్పించి న్యాయం చేయాలని బాధిత రైతులు శనివారం ఆర్ఐ సౌజన్యకు వినతిపత్రం అందజేశారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. తౌర్య గ్రామ పంచాయతీ పరిధిలోని పడమటితండా, దుబ్బతండా, ముత్యాలమ్మ తండా, చంద్రు తండాలకు చెందిన రైతుల భూముల నుంచి గ్రీన్ ల్యాండ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే ముందస్తుగా సంబంధిత భూపత్రాలు ఇవ్వాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూమి ధరలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాటిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, తమకు నష్టపరిహారం ఎక్కువ మొత్తంలో చెల్లించడంతోపాటు అసైన్డ్ భూములను ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. బాధిత రైతులు రమేశ్, భద్రు, శంకర్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

విద్యారంగ హామీలను నెరవేర్చాలి

కొత్తగూడ, జనవరి 6: విద్యారంగ హామీలను నెరవేర్చాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య అన్నారు. శనవారం ఓటాయి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, మ్యానిఫెస్టోలో హామీలను అమలు చేయాలన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మమత, రేణేశ్వర్, యాదగిరి, రమేశ్, కోటేశ్వర్, ప్రభాకర్, మదన్, మోహన్, సాంబయ్య పాల్గొన్నారు.

'గోపా' సేవలు అభినందనీయం

తొర్రూరు, జనవరి 6: సామాజిక సేవలో గోపా సభ్యుల సేవలు అభినందనీయమని ఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్‌తో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపా మండల అధ్యక్షుడు రాయిపల్లి యాకయ్యగౌడ్ మాట్లాడుతూ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, విగ్నేశ్వర వైన్స్ యాజమాన్యం కుర్ర శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ దేవేందర్‌గౌడ్ ఆర్థికసాయంతో మొదటిసారిగా గోపా మండలశాఖ క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సత్కరించారు. గోపా మండలశాఖ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్రాంనర్సయ్యగౌడ్, కోశాధికారి పనస ప్రవీణ్‌గౌడ్, డివిజన్ కోశాధికారి చిరగాని రమేశ్‌గౌడ్, పపీ రమేశ్‌గౌడ్, టీ హేమాద్రిగౌడ్, కే కుమార్‌గౌడ్, కుమారస్వామిగౌడ్, జీ శ్రీనివాస్‌గౌడ్, ఏ వెంకన్నగౌడ్, డీ శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, యూ శ్రీనివాస్‌గౌడ్, పీ ముత్తిలింగంగౌడ్, జీ వెంకన్నగౌడ్, నరేందర్ గౌడ్, డీ కుమార్‌గౌడ్, సర్పంచ్ ఎస్ లింగన్నగౌడ్ పాల్గొన్నారు.


దోమతెరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు, అధికారులు

సేవాగుణం కలిగి ఉండాలి

బయ్యారం, జనవరి 6: నిరుపేదలను ఆదుకోవాలనే సేవాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం కాంబాలపల్లి రైతువేదికలో ఇసుకమేది, వెంకటాపురం, నారాయణపురం, కోయగూడెం, మిర్యాలపెంట గ్రామస్తులకు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా 115 మందికి దుప్పట్లు, దోమతెరలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవ కోసం ఉపయోగించాలన్నారు. సర్పంచులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ వర ప్రసాద్, వెంకన్న, ప్రత్యేకాధికారి రాజేందర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

మహబూబాబాద్ రూరల్, జనవరి 6: నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను శనివారం కలెక్టరేట్‌లో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, గద్దె రవి, గోగుల రాజు, ఎలేందర్, బాలూనాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎస్సై దీపికారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 6: మానుకోట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దీపికారెడ్డిని నడివాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారిలో ఎంపీటీసీ రాయపాటి శ్రీపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ యూత్ ఉపాధ్యక్షుడు మందుల రఘు, మాజీ ఎంపీటీసీ పెదగాని గుట్టయ్య, ఉపసర్పంచ్ నల్లగుంట మధు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఇనుగుర్తి, జనవరి 6: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మానసికంగా ఉల్లాసంగా ఉంటారని చిన్నముప్పారం హైస్కూల్ హెచ్ఎం వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 5న జరిగిన జిల్లాస్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని దర్శనం శ్రీజ పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చింది. ఈనెల 16,17,18 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు షీల్డు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, సత్యనారాయణ, కుమారస్వామి, విజయ్ కుమార్, సోమయ్య, నరేవ్, పీఈటీ జీ భిక్షపతి పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన ఉండాలి

గూడూరు, జనవరి 6: విద్యార్థి దశ నుంచే దంతాల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ దంతవైద్య నిపుణుడు డాక్టర్ భరత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు దంతాల సంరక్షణపై అవగాహన కల్పించారు. దంతాలను అశ్రద్ధ చేస్తే కృత్రిమ దంతాలపై ఆధారపడాల్సి వస్తుందని, ఫ్లోరోసిస్ దంతాలను ఎక్కువగా బ్రష్ చేస్తే పాడవుతాయని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వారెన్ ఫార్మా కంపెనీ ద్వారా పేస్టు, స్కేళ్లు, స్టిక్కర్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్వో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నర్సింహులపేట, జనవరి 6: మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అమీర్యాతండాలో శనివారం అర్చకుడు సంతోష్‌శర్మ ప్రత్యేక పూజలు చేసి బంగారు మైసమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా హోలి, ఎంపీటీసీ నాయక్, ఉప సర్పంచ్ సరోజ, వార్డు సభ్యులు వెంకన్న, వీరన్న, భక్తులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

గూడూరు, జనవరి 6: నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా నాయకుడు నూకల ఉపేందర్, మారం నర్సింహారెడ్డి, బందెల వీరస్వామి, బిచ్చానాయక్, బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య విధానం అనుసరణీయం

తొర్రూరు, జనవరి 6: ఆయుర్వేద వైద్యవిధానం అనుసరణీయమని మండల ఆయుర్వేద వైద్యురాలు నిరంజనీ జకోటియా అన్నారు. శనివారం మండలంలోని కర్కాల గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి మాట్లాడారు. ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. వ్యాధి వచ్చాక మందులు వాడడం కంటే రాకుండా ముందు జాగ్రత్త పడటం ఉత్తమమన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గ్రామానికి రాగా ఆయుర్వేదంపై వివరించారు. ఫార్మాసిస్ట్ రమేశ్, ప్రజలు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది వేతనాలను విడుదల చేయాలి

కొత్తగూడ, జనవరి 6: గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీ సిబ్బంది జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతతున్నారని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కలెక్టర్, డీ